## తిరిగి తెరుచుకున్న విమానాశ్రయాలు...

న్యూఢిల్లీ : భారత్– పాకిస్థాన్ మధ్య నెలకొన్న సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో కొన్ని రోజులుగా మూసివేసిన 32 విమానాశ్రయాలను నేడు తిరిగి తెరిచినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు విమానయాన కార్యకలాపాలను పునరుద్ధరిస్తూ సంబంధిత అధికారులు నోటీస్ టు ఎయిర్‌మెన్ (నోటమ్) జారీ చేశారు. కొన్ని రోజుల పాటు నిలిచిపోయిన విమాన సేవలు ఈ నిర్ణయంతో తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయి. సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ముందుజాగ్రత్త చర్యగా ఈ విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేసిన విషయం విదితమే. ముఖ్యంగా పాకిస్థాన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న అమృత్‌సర్ వంటి విమానాశ్రయాలపై ఈ ప్రభావం ఎక్కువగా కనపడింది. విమానాశ్రయాల పునఃప్రారంభంతో ప్రయాణికులు, విమానయాన సంస్థలు ఊపిరి పీల్చుకున్నాయి. నిలిచిపోయిన సర్వీసులు ఒక్కొక్కటిగా ప్రారంభమవుతుండటంతో ప్రయాణాలకు ఊరట లభించింది. నోటామ్ జారీ చేయడం ద్వారా విమానాల రాకపోకలకు సంబంధించిన సాంకేతిక సమాచారాన్ని పైలట్లకు, ఇతర సిబ్బందికి అధికారికంగా తెలియజేశారు.

# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :69 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 13-05-2025 | పేజీలు:4 వెల: 2.00

## లక్షా 75 వేల ఎకరాలను తాకట్టు పెట్టేందుకు రేవంత్‌రెడ్డి సర్కార్ కుట్ర



హైదరాబాద్: తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. టీజీఐఐసీలో 1.75 లక్షల ఎకరాలను కేసీఆర్ అందుబాటులో ఉంచారని, ప్రస్తుత ప్రభుత్వం ఆ భూమిని తాకట్టుపెట్టేందుకు కుట్ర చేస్తున్నదని విమర్శించారు. దీనికి సంబంధించిన తనవద్ద నిర్దిష్టమైన ఆధారాలున్నాయని చెప్పారు. తెలంగాణ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చడానికి ప్రభుత్వం రహస్య జీవోను విడుదల చేసిందిందన్నారు. కంపెనీ హోదాను మార్చడం ద్వారా మరిన్ని వేల కోట్ల రుణం పొందాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని చెప్పారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కుదువపెట్టేలా కుట్ర జరుగుతున్నదని విమర్శించారు. కంపెనీ హోదా మార్పు విషయాన్ని ప్రజలకు చెప్పకుండా ఎందుకు దాచిపెట్టారని ప్రశ్నించారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో తాకట్టు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నష్టం జరిగితే తెలంగాణలో జమా చేసుకున్న భూముల భవితవ్యం ఏమిటటన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తుపై సీఎం రేవంత్ రెడ్డికి కనీస ఆలోచన చేయకపోవడం దారుణం. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గత 16 నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రూ 1.8 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారు. తెచ్చిన అప్పులతో ఒక్క పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదు. అభివృద్ధికి వెచ్చించలేదు. తులం బంగారం ఇవ్వలేదు, మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేయలేదు, ఏమీ చేయలేదని విమర్శించారు. గతంలో చేసిన అప్పులకు రూ.80 వేల కోట్లు మాత్రమే ఈ ప్రభుత్వం తిరిగి చెల్లించింది. మిగిలిన లక్ష కోట్లు ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. తాను ఆధారాలతో ఆరోపణలు చేస్తున్నానని.. లక్ష కోట్లను పెద్ద కాంట్రాక్టర్లకు చెల్లించారని, ఇది 20 శాతం కమీషన్ సర్కార్ అని చెప్పారు. కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేసి నేరుగా 20 శాతం కమీషన్ తీసుకున్నాని ఆరోపించారు. దాదాపు రూ. 20 వేల కోట్లు రేవంత్ రెడ్డి సొంత ఖజానాకు వెళ్లింది. తాను చెప్పింది తప్పయితే ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి. ఓ మంత్రి సొంత కంపెనీకి, మేఘా కంపెనీకి బిల్లులు చెల్లిస్తున్నారు. కానీ చేసిన అభివృద్ధి పనులకు కాదు. వేల కోట్ల అప్పులు తెచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్క మంచి పని కూడా చేయలేదు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నీచమైన మాటలు మాట్లాడుతున్నారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలను తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారు. చెట్లను, ప్రకృతిని నాశనం చేసే ప్రయత్నం చేస్తే ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యావరణవేత్తలు ఆందోళన చేశారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తుపై సీఎం రేవంత్ రెడ్డికి కనీస ఆలోచన లేకపోవడం దారుణమన్నారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములను కుదువ పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారని చెప్పారు.

## బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే..

ఖమ్మం జిల్లా అభివృద్ధిలో తాము చేపట్టిన కార్యక్రమాల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్తావిస్తూ, బీజేపీ–బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఒకటే. ఒకరు స్క్రిప్ట్ రాస్తే మరొకరు మాట్లాడతారు అని ఆయన ఆరోపించారు. ప్రతిపక్షం పాత్ర పోషించడంలో తప్పులేదు. కానీ విమర్శలు చేస్తే వాటికి సోయి ఉండాలి. ప్రజలు అన్నం తినలేదన్నట్టు బిల్డప్ ఇవ్వడం తప్ప మరొకటి కాదు అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మంత్రి.. సీతారామ ప్రాజెక్టుకు కరెంట్ కూడా ఇవ్వలేని స్థితిలో ఉండే ప్రభుత్వం ప్రజల అవసరాలపై ఎంత చిత్తశుద్ధితో పని చేసిందో చెప్పకనే చెప్పింది అని అన్నారు. భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, కానీ తాత్కాలికంగా నగదు రూపంలో సాయం అందిస్తున్నామన్నారు మంత్రి పొంగులేటి. రెండు మూడు రోజుల్లో అందరికీ సాయం అందుతుంది. స్థలాలు పోతున్న వారికి పరిహారం ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిస్థితి బలహీనంగానే ఉన్నా, సుమారు రూ.680 కోట్లతో 16–17 కిలోమీటర్ల రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇప్పటికే 9 కిలోమీటర్ల పనులు మొదలయ్యాయి. రెండు పక్కల డ్రెయిన్, బీటీ రోడ్ కూడా నిర్మిస్తున్నారు అని అన్నారు. గత ఆగస్టులో మున్నేరు వాగు పరివాహక ప్రాంతాల్లో వేలాది కుటుంబాలు వరదల్లో ఇబ్బంది పడ్డాయని,



సీఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నేను, భట్టి విక్రమార్క కలిసి ఐదు ఆరు రోజులు అక్కడే పర్యవేక్షించామన్నారు. ఈ ప్రభుత్వం, గత ప్రభుత్వాలాగా జీవో ఇవ్వడంలో కాదు.. పనులు మొదలు పెట్టడంలో నిబద్ధత చూపుతోంది అన్నారు. ఇల్లు కోల్పోయిన పేదలకు స్థలాలు, ఇళ్లు అందిస్తాం. ఇరిగేషన్ భూములు ఉన్నవారు వాటిని ఇవ్వాలి. ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా మా కుటుంబ సభ్యుల్లానే. సమస్యలను ఒప్పుకోకుండా ఎదుర్కోవడం సరైన పద్ధతి కాదు అని వ్యాఖ్యానించారు.

## సోషల్ మీడియా ఖాతాలను లాక్ చేసుకున్న విక్రమ్ మిస్రీ



న్యూఢిల్లీ, పహల్గాం ఉగ్రదాడినేపథ్యంలో గత కొన్ని రోజులుగా భారత్–పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన తరుణంలో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రకటించారు. శనివారం సాయంత్రం 5 గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు. పాకిస్థాన్ డీజీఎంవో, భారత డీజీఎంవో మధ్య ఫోన్‌లో చర్చలు జరిగాయని, రెండు దేశాలు కాల్పుల విరమణను అంగీకరించాయని మిస్రీ వెల్లడించారు. ఈ నెల 12న సాయంత్రం 5 గంటలకు ఇరుదేశాల డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతారని చెప్పారు. అయితే, ఈ ప్రకటన తర్వాత మిస్రీపై నెట్టింట ట్రోల్స్ మొదలయ్యాయి. ఆయనతోపాటు, ఆయన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకొని కొందరు తీవ్రంగా దూషించడం మొదలు పెట్టారు. 'ద్రోహి', 'గద్దర్', 'దేశద్రోహి' వంటి పదాలతో తీవ్రంగా దూషించారు. మరికొందరు ఆయన కుమార్తెల పౌరసత్వాన్ని కూడా ప్రశ్నిస్తూ పోస్టులు పెట్టారు. దీంతో ఆయన తన సోషల్ మీడియా ఖాతాలను లాక్ చేసుకున్నారు. ఈ ఘటనపై పలువురు రాజకీయ నాయకులు, మాజీ దౌత్యవేత్తలు తీవ్రంగా స్పందించారు. ఈ విషయంలో ఆయనకు అండగా నిలిచారు. ప్రభుత్వ నిర్ణయాలను వెల్లడించినందుకు ఒక అధికారిని, ఆయన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ వంటి నేతలు మిస్రీకి మద్దతుగా నిలిచారు.

## కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన నేత నాయిని

హైదరాబాద్,కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన నేత నాయిని నాయిని నరసింహారెడ్డి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. తెలంగాణ భవన్‌లో నాయిని నరసింహారెడ్డి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. రెండు దశాబ్దాల పాటు నాయిని కేసీఆర్‌కు సోదరుడిలా కలిసి పని చేశారన్నారు. ఉద్యమ కాలంలో పార్టీ నేతలందరికీ స్ఫూర్తినిచ్చిన వ్యక్తిగా నిలిచారన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత రాష్ట్ర తొలి హోంశాఖ మంత్రిగా అనేక సేవలు అందించారని గుర్తు చేశారు. ఏడుపదుల వయసులో కూడా యువకుల మాదిరిగా ఉత్సాహంగా జీవితం గడిపారని.. 85వ జయంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తుచేసుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. నాయిని లేకపోవడం లోటైనప్పటికీ, ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకోవడం గర్వకారణమని చెప్పారు. ఉద్యమ కాలంలో అనేక కార్యక్రమాల్లో కలిసి పాల్గొన్నానని.. ఉద్యమం సందర్భంగా నమోదైన కేసుల్లో ఆయన కలిసి తిరిగిన రోజులను కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఉద్యమ కేసులను వెనక్కి తీసుకునేలా హోంశాఖ మంత్రిగా ధర్మవంతమైన బాధ్యతను నాయిని నిర్వహించారని తెలిపారు. నాయిని నరసింహారెడ్డి కార్మిక హక్కుల పక్షపాతని, కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడిన నాయకుడన్నారు. రాజకీయాల్లో ఆస్తులకంటే పేరు, గౌరవం సంపాదించిన అరుదైన నాయకుడని తెలిపారు.



తెలంగాణ ఉద్యమం కోసం పార్టీ నిర్ణయంపై అమెరికాలో నుంచే తన చేతిరాత రాజీనామాను గవర్నర్‌కి పంపించారని.. మంత్రి పదవిని ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా త్యాగం చేసిన మహానేత అని కొనియాడారు. ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద నిర్మించిన స్టీల్ బ్రిడ్జికి నాయిని నరసింహారెడ్డి పేరు పెట్టాలని కేసీఆర్ సూచించారని గుర్తు చేశారు. ముషీరాబాద్ నియోజకవర్గం, హైదరాబాద్ నగరానికి అందించిన సేవలకు గుర్తుగా ఆయన పేరును ఇచ్చారని.. పార్టీ కోసం దశాబ్దాల పాటు సేవలు అందించిన నాయిని కుటుంబానికి పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని కేటీఆర్ తెలిపారు.

## సరిహద్దుల్లో పరిస్థితిపై భారత సైన్యం కీలక ప్రకటన..!

న్యూఢిల్లీ,ఆపరేషన్ సిందూర్ తర్వాత పెరిగిన ఉద్రిక్తతలు ప్రస్తుతం తగ్గుముఖం పడుతున్నాయి. భారత్–పాకిస్తాన్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యం లో.. సోమవారం ఇరుదేశాల డీజీఎంవో స్థాయిలో మధ్య చర్చలు జరుగనున్నాయి. ఈక్రమంలో ప్రస్తుతంలో సరిహద్దు పరిస్థితిపై సైన్యం ప్రకటన చేసింది. జమ్మూ కశ్మీర్‌లో రాత్రి కాల్పులు జరుగలేదని పేర్కొంది. అంతర్జాతీయ సరిహద్దు, ఇతర ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో ప్రశాంతంగా ఉన్నట్లు వెల్లడించింది. ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకోలేదని సైన్యం పేర్కొంది. ఇటీవల రోజుల్లో తొలిసారిగా రాత్రి వేళ ప్రశాంతమైన వాతావరణం కనిపించిందని చెప్పింది. ఇదిలా ఉండగా.. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ఇరుదేశాల జీడీఎం వోలు హాట్‌లైన్‌లో చర్చలు జరుపనున్నారు. కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతల తగ్గింపుపై చర్చించే అవకాశం ఉంది. ఈ నెల 10న ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ అవగాహన జరిగిన విషయం తెలిసిందే. అవగాహన ఉల్లంఘనలపై పాక్ డీజీఎంవోకు హాట్‌లైన్‌లో భారత్ సందేశం పంపింది. కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘిస్తే తగిన రీతిలో జవాబిస్తామని హెచ్చరిం చింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది చనిపోయిన విషయం




తెలిసిందే. ఆ తర్వాత భారత్–పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఉగ్రదాడికి పాకిస్తాన్‌లో ఉగ్రమూకలే కారణమని భారత్ గుర్తించింది. ఈ క్రమంలో మే 7న భారత్ ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. పాక్, పీవోకేఈలోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఆ తర్వాత భారత్‌ను లక్ష్యంగా చేసుకొని పాకిస్తాన్ డ్రోన్లు, మిస్సైల్స్‌తో విరుచుకుపడింది. దాంతో భారత సైన్యం దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టిన విషయం తెలిసిందే.

## భారత్-పాక్ యుద్ధంలో హైదరాబాద్ డీఆర్‌డీవో కీలక పాత్ర




హైదరాబాద్, భారత్–పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, దేశ రక్షణ వ్యూహాల్లో హైదరాబాద్‌లోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ కీలక భూమిక పోషిస్తోంది. దేశ భద్రతకు అవసరమైన అనేక ఆధునిక ఆయుధాల తయారీలో హైదరాబాద్ DRDO ల్యాబ్ నడిపిస్తున్న పరిజ్ఞానం ఇప్పుడు యుద్ధ సన్నాహాల్లో కీలకంగా మారింది. ఆకాష్, బ్రహ్మోస్ వంటి శక్తివంతమైన క్షిపణుల నుంచి, సాంకేతికంగా ముందున్న యాంటీ డ్రోన్ సిస్టమ్ వరకు, అనేక ఆయుధ వ్యవస్థలు స్వదేశీ పరిజ్ఞానంతో హైదరాబాద్ DRDO ఆధ్వర్యంలో తయారయ్యాయి. ప్రస్తుతం జరిగే యుద్ధ సన్నివేశాల్లో ఇవి ప్రధానంగా వినియోగంలోకి వస్తున్నాయి. దేశం మొత్తం మీద ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలో అత్యంత కీలకమైన భాగం – ఆకాష్ క్షిపణి వ్యవస్థ – పూర్తిగా హైదరాబాద్ DRDOపరిశోధనల ఫలితమే. ఈ క్షిపణి మన ప్రాంతాన్ని ఏ యుద్ధ విమానం గాల్లోనుండి చేరకుండా నిరోధించగలదు. దీనితో పాటు, అత్యంత వేగవంతమైన బ్రహ్మోస్ క్షిపణి కూడా హైదరాబాద్ కేంద్రంగా అభివృద్ధి చేయబడిన టెక్నాలజీ ఆధారంగా ఉంది. ఏ రాడార్‌కీ చిక్కనివ్వకుండా లక్ష్యాన్ని ధ్వంసం చేయగలిగే సామర్థ్యం దీనిలో ఉంది. తాజా యుద్ధాలలో డ్రోన్ దాడులు పెరుగుతున్న నేపథ్యంలో, హైదరాబాద్ DRDO రూపొందించిన యాంటీ డ్రోన్ సిస్టమ్ కూడా కీలకంగా మారింది. దేశంలోనే తయారైన ఈ సాంకేతిక పరిజ్ఞానం ఇప్పటికే ప్రయోగాత్మకంగా విజయవంతంగా ఉపయోగించబడుతోంది. ఇంతవరకు స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన ఆయుధాలపై ప్రపంచ దేశాల నుంచి ఆసక్తి పెరుగుతోంది. రాబోయే రోజుల్లో భారత్ నుండి ఆయుధాల ఎగుమతులు మరింతగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇందులో హైదరాబాద్ DRDO కీలక హబ్‌గా నిలుస్తోంది.

## యుద్ధమంటే బాలీవుడ్ సినిమా అనుకుంటున్నారా?..



ఢిల్లీ: భారత్, పాకిస్తాన్ మధ్య నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంపై పెదవి విరుస్తున్న వారికి నరవణే కౌంటర్ ఇచ్చారు. యుద్ధం అంటే బాలీవుడ్ సినిమా కాదు.. యుద్ధం వల్ల సరిహద్దు గ్రామాల ప్రజల పరిస్థితి ఏంటో ఎవరికైనా తెలుసా? అని ప్రశ్నించారు. ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణే తాజాగా మాట్లాడుతూ.. 'భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంపై అందరూ మాట్లాడుతున్నారు. అసలు యుద్ధం అంటే ఏం తెలుసా?. యుద్ధమంటే బాలీవుడ్ సినిమా అనుకుంటున్నారా?. యుద్ధం అంత రొమాంటిక్‌గా ఉండదు. యుద్ధానికి వెళ్లడానికి నేను సిద్ధమే అయినా దౌత్యాన్ని తొలి అవకాశంగా చూస్తాను. యుద్ధం వల్ల సరిహద్దు గ్రామాల ప్రజల పరిస్థితి ఘోరంగా ఉంటుంది. చిన్నపిల్లలు సైతం బిక్కుబిక్కుమంటూ రాత్రి పూట ఆశ్రయ కేంద్రాలకు పరిగెత్తాల్సి పరిస్థితులు ఉంటాయి. ఇవేవీ మిగతా వారికి తెలియదు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు తమ తల్లిదండ్రులను కోల్పోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కొన్నిసార్లు దాడుల కారణంగా పిల్లలు సైతం తీవ్రంగా గాయపడతారు. యుద్ధం ప్రభావం ఆర్థిక వ్యవస్థపై పడుతుంది. దీర్ఘకాలిక ఆర్థిక భారం మోయాల్సి వస్తుంది. యుద్ధమంటే ఖరీదైన వ్యాపారం'అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా.. అంతకుముందు ఆపరేషన్ సిందూర్‌పై మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ సినిమా అప్పుడే అయిపోలేదు.. ఇంకా ఉంది అంటూ ఆయన ట్వీట్ చేశారు. దీంతో, ఆయన కామెంట్స్‌పై తీవ్రమైన చర్చ జరిగింది. మరోవైపు.. భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరగడంతో భిన్న వ్యాఖ్యలు వినిపించాయి. ఈ ఒప్పందానికి భారత్ ఎందుకు ఒప్పుకుందని అటు ప్రతిపక్షాలు, సోషల్ మీడియాలో కొందరు ప్రశ్నించారు. ఇప్పటి వరకు రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధం కారణంగా భారత్‌కు జరిగిన లాభమేంటి? అని కామెంట్స్ చేశారు.

## అమెరికా, చైనా మధ్య కుదిరిన సుంకాల ఒప్పందం..!

వాషింగ్టన్,అమెరికా, చైనా దేశాలు పరస్పర వాణిజ్య ఉత్పత్తులపై విధించిన సుంకాలను తాత్కాలికంగా తగ్గించేందుకు సంయుక్తంగా ఓ కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఈ నిర్ణయం నేపథ్యంలో రాబోయే 90 రోజులపాటు ఇరు దేశాలు తమ సుంకాలను గణనీయంగా తగ్గించనున్నాయి. సమాచారం మేరకు, అమెరికా ప్రభుత్వం చైనా ఉత్పత్తులపై విధిస్తున్న సుంకాన్ని ప్రస్తుత 145 శాతం నుండి ఏకంగా 30 శాతానికి తగ్గించనుంది. అదే విధంగా, చైనా కూడా అమెరికా ఉత్పత్తులపై విధించిన సుంకాన్ని 125 శాతం నుండి 10 శాతానికి తగ్గించనుంది. ఈ తగ్గింపు నిర్ణయం 90 రోజులపాటు అమల్లో ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. జెనీవాలో జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్ మాట్లాడుతూ.."90 రోజుల విరామ ఒప్పందాన్నీ మేము చేరుకున్నాం..సుంకాలను గణనీయంగా తగ్గించాం" అని తెలిపారు.



ఈ ప్రకటన తర్వాత అమెరికా డాలర్ గత నెలలోపు గరిష్ట స్థాయికి చేరుకుంది.

## కాశ్మీర్ ప్రజలకు అండగాఉంటాం

శ్రీనగర్,గత రెండు రోజుల నుంచి జమ్మూకశ్మీర్ సరిహద్దు ప్రాంతాలపై పాక్ జరుపుతున్న దాడుల్లో దాదాపు 20మంది పౌరులు మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నష్టపరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం ఎప్పటికీ మద్దతుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఉగ్రస్థావరాలను భారత్ ధ్వంసం చేయడంతో.. పాక్ కూడా సరిహద్దు ప్రాంతాల్లో ప్రతీకార దాడులకు పాల్పడుతోంది. నియంత్రణ రేఖ వెంట పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి దాడులకు తెగబడుతోంది. కశ్మీర్‌లోని శ్రీనగర్, రాజౌరి, పూంఛ్, పఠాన్ కోట్ ప్రాంతాల్లో పాక్ డ్రోన్‌లతో దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో జమ్మూకశ్మీర్ ప్రభుత్వ అధికారి రాజ్‌కుమార్ థప్పా సహా దాదాపు 20మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా..పదుల సంఖ్యలో గాయపడ్డారు. పౌరులు, ప్రభుత్వ ఉన్నతాధికారి మృతి పట్ల జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కరోజు ముందే తాను అధ్యక్షత వహించిన ఆన్‌లైన్ సమావేశంలో రాజ్‌కుమార్ పాల్గొన్నారని.. ఇంతలోనే రాజౌరిలోని ఆయన ఇంటిపై జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. శనివారం వేకువజామున కూడా భారత్‌పై పాకిస్థాన్ సైన్యం దాడులకు పాల్పడింది. రాత్రి నుంచే సరిహద్దు రాష్ట్రాల్లో కొన్నిచోట్ల బాంబుపేలుళ్లు వినిపించడంతో అధికారులు అప్పటికప్పుడు విద్యుత్తు సరఫరా నిలిపివేసి 'బ్లాకౌట్' పాటించారు. శ్రీనగర్, పఠాన్ కోట్ ప్రాంతాల్లో ఉదయం కూడా పేలుళ్ల శబ్దాలు వచ్చినట్లు- స్థానికులు పేర్కొన్నారు. కాగా పాక్ దాడులను భారత్ సమర్థంగా తిప్పికొట్టింది. సరిహద్దు ప్రాంతాల్లో అధికారులు సైరన్లు మోగిస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు. మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో మరోసారి శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో భారీగా పేలుళ్లు సంభవించినట్లు- శబ్దాలు వచ్చినట్లు- అధికారులు పేర్కొన్నారు.

## నా సిందూరాన్ని దేశ రక్షణకు పంపుతున్నా

ముంబై, 'నా సిందూరాన్ని దేశ రక్షణ కోసం పంపుతున్నా' అంటూ నవ వధువు పెళ్లయిన మూడు రోజులకే భర్తను సరిహద్దుల్లోకి పంపి ఆదర్శంగా నిలుస్తోంది. ఇందుకు గర్విస్తున్నాని తెలిపింది. దేశం కన్నా తనకు మరేదీ ముఖ్యం కాదని తెలిపి ధీరత్వాన్ని చాటింది. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల దృష్ట్యా పారా మిలిటరీ బలగాలకు సెలవులు రద్దయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మహారాష్ట్రకు చెందిన జవాను మనోజ్ పాటిల్‌కు.. బోర్డర్‌కు తిరిగి రావాలని ఉన్నతాధికారుల నుంచి సమాచారం అందింది. అయితే మనోజ్‌కి ఈనెల 5నే వివాహం జరిగింది. పెళ్లయి వారం రోజులు కూడా గడవకముందే విధుల్లో చేరాల్సి రావడంతో భార్య యామిని, కుటు-ంబ సభ్యులు బాధను దిగమింగుకొని మనోజ్‌ను దేశ రక్షణ కోసం పంపారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.అలాగే ఆమెను అంతా అభినందించారు.

## పాక్ నుంచి పరార్...

ఇస్లామాబాద్:ఆపరేషన్ సిందూర్ అనంతర పరిణామాల్లో భారతదేశ మోస్ట్ వాంటెడ్ అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం ఆచూకి ఆసక్తికరంగా మారిన సంగతి తెలిసిందే. ముంబై ప్రజలకు చీకటి రోజులు మిగిల్చిన దావూద్.. భయపడి పారిపోయాడు! ఈ సమయంలో భారత్ కు అన్యాయం చేసే వారందరికీ ఫ్రీ అకామిడేషన్ ఇచ్చే పాక్ కి చేరాడు! ఎన్నో ఏళ్లుగా కరాచీ అతడి కేరాఫ్!అయితే... చీకట్లో కూర్చొని దొంగదెబ్బ తీసి పారిపోవడం ఉగ్రవాదులకు, అండర్ వరల్డ్ కు అలవాటే కావడంతో అతడు పాకిస్థాన్ ప్రభుత్వ రక్షణలో కరాచీలోనే ఉంటున్నాడనేది జగమెరిగిన సత్యం అంటారు! అయితే... ఇటీవల భారత్, కరాచీ పోర్టుతో పాటు ఇస్లామాబాద్, లాహోర్, రావల్పిండి వంటి కీలక ప్రాంతాల్లో డ్రోన్లతో దీపావళి చేసిందని చెబుతున్నారు.దీంతో... దావూద్ అండ్ కో లో వణుకు దడ మొదలయ్యాయని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇంతకాలం భారత్ నుంచి రక్షణగా తనకు పాక్ కంచుకోట అని భావించిన దావూద్ కి తాజా పేలుళ్ల చప్పుళ్లు వెన్నులో వణుకు పుట్టించాయని చెబుతున్నారు. దీంతో చోటా షకీల్, మున్నా జింగడా వంటి నమ్మకమైన అనుచరులతో పాక్ నుంచి పారిపోయినట్లు చెబుతున్నారు.అవును... పాక్ పై ప్రతీకార దాడులకు దిగిన భారత్ బోర్డర్ లోనే కాకుండా నేరుగా ఆ దేశం గుండెలపైనే తన్నుతుందనే చర్చ బలంగా వినిపించింది. ఇందులో భాగంగా... కరాచీతో సహా కీలక ప్రాంతాలను భారత డ్రోన్లు పలకరించాయని చెబుతున్నారు. ఈ సమయంలోనే రాత్రి చీకటిలో దావూద్ కాన్వాయ్ కరాచీ వీధుల్లో వేగంగా దూసుకుపోయిందని నివేదికలు అందుతున్నాయి.ఇలా భారత సైన్యం దెబ్బకు మరోసారి ప్రాణాలు అరిచేతుల్లో పెట్టుకుని పాక్ నుంచి పలాయనం చిత్తగించిన దావూద్ ఇబ్రహీం.. దుబాయ్ వైపు వెళ్తున్నాడని.. సౌదీలో తలదాచుకునే అవకాశాలున్నాయని.. కువైట్ వెళ్లినా ఆశ్చర్యం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి! ఇదే సమయంలో.. థాయిలాండ్, మలేషియాలో తలదాచుకునే అవకాశం ఉందని చెబుతున్నారు.అయితే... దావూద్ పాకిస్థాన్ నుంచి అర్ధరాత్రి హుటాహుటిన బయలుదేరి తన కాన్వాయ్ తో యెమన్ పారిపోయాడని పలువురు కచ్చితంగా చెబుతున్నారు! యెమన్ లో దావూద్ కు సౌకర్యవంతమైన, రక్షణతో కూడిన ఆశ్రయం దొరికే అవకాశం ఉండటంతో ఆ దేశాన్ని ఎంచుకున్నాడని అంటున్నారు. కాగా పశ్చిమాసియాలోని ఒక దేశం అయిన యెమెన్... అరేబియా సముద్రానికి, సౌదీ అరేబియాకు మధ్యలో ఉంటుంది.


## జాతీయరక్షణ నిధికి ఒక నెల జీతం విరాళం

అమరావతి, దేశ రక్షణ కోసం పోరాడుతున్న వీరజవాన్లకు సంఘీభావంగా తన ఒక నెల వేతనం (రూ.2,17,000) జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇస్తున్నట్లు- ఏపి అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...ఉగ్రవాద నిర్మూలనలో భారత సాయుధ దళాలు ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలు దేశ ప్రజలందరికీ గర్వకారణంగా నిలుస్తున్నాయని అన్నారు. భారతదేశం సాయుధ దళాలు చేస్తున్న ధైర్యసాహసాలు ప్రతి భారతీయునిలో గర్వాన్ని కలిగిస్తున్నాయని తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న వీర జవాన్లకు సంఘీభావం తెలిపారు. తన నెల జీతాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇచ్చినట్లు- స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. ఈ మేరకు తన నెల జీతం రూ.2,17,000లను ఆన్ లైన్ ద్వారా జాతీయ రక్షణ నిధికి ట్రాన్స్‌ఫర్ చేసినట్లు.. రిసిప్ట్‌ను కూడా విడుదల చేశారు.

## గ్రానైట్ పలకల లారీ బోల్తా: ముగ్గురు మృతి

గుంటూరు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా పర్చూరు మండలం తిమ్మరాజుపాలెం వద్ద రోడ్డు ప్రమాదం చోటు-చేసుకుంది. గ్రానైట్ పలకల లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడడంతో ముగ్గురు కూలీలు చనిపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాలను బాపట్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతులు మార్టూరుకు చెందిన పాలపర్తి శ్రీను(25), తాళ్లూరి

# భారత్ కి పట్టిన ఉగ్ర పీడ తొలిగినట్టేనా?



న్యూఢిల్లీ,పాకిస్థాన్ ఆర్మీ అంతా కలసి జైష్- ఏ- మొహమ్మద్ ఆపరేషన్స్ కమాండర్.. రవూఫ్ అజర్ అంత్యక్రియల్లో పాల్గొని, పాకిస్థాన్ జెండా అతడి శవపేటికకు కప్పి నానా బీభత్సం చేసింది. దీన్నిబట్టీ చూస్తే పాకిస్థాన్ ఆర్మీకి, ఐఎస్ఐకి, ఉగ్రవాదానికి మధ్య ఎంత గట్టి బంధం ఉందో అర్థం చేసుకోవచ్చు. భారత్ లో ఉగ్రభూతాన్ని పెంచి పోషించడంలో ఈ మూడూ ఉగ్రవాదం, పాక్ ఆర్మీ, ఐఎస్ఐ ఫెవికాల్ బంధంతో పని చేస్తున్నాయి. ఇంతకీ పాక్ ఆర్మీ ఆ దేశ జెండా కప్పి మరీ అంత్యక్రియలలో పాల్గొన్న రవూఫ్ ఎవరో కాదు.. 1999 హైజాక్ ద్వారా భారత్ నుంచి విడుదలైన మసూద్ అజర్ సోదరుడు. మసూద్ అజర్ ను భారత్ నుంచి విడిపించడంలో కీలక పాత్ర పోషించింది రవూఫే. అలాంటి రవూఫ్ అండ చూసుకున్న మసూద్ అజర్ తర్వాతి కాలంలో జైష్-ఏ- మొహమ్మద్ అనే ఉగ్రవాద సంస్థను స్థాపించాడు. 2000 సంవత్సరంలో కశ్మీర్ అసెంబ్లీ అటాక్, 2001లో భారత పార్లమెంటు పై దాడి, 2008లో ముంబై దాడులు, 2016లో మరో దాడి.. ఇక 2019 పుల్వామా దాడి సంగతి సరే సరి. ఈ దాడిలో ఏకంగా 46 మంది భారత జవాన్లు చనిపోయారు. నాటి నుంచి నేటి వరకూ వరకూ మసూద్.. భారత్ పై చేసిన ఉగ్రదాడులదొక రక్తసిక్త అధ్యాయం. ఒక రకంగా చెబితే ధ్వంస రచన. విధ్వంస రచన. అలాంటి మసూద్ అజర్ కు ఆపరేషనల్ కమాండర్ గా అన్నీ తానై వ్యవహరించిన రవూఫ్ ఆపరేషన్ సందూర్ అంటూ ఇండియన్ ఆర్మీ ఉగ్రస్థావరాలు టార్గెట్ గా ఇండియన్ ఆర్మీ జరిపిన ఆపరేషన్ లో మరణించాడు. రవూఫ్ తో పాటు మసూద్ బంధువులు కూడా చనిపోయారు. వీరితో పాటు మరో నలుగురు అజర్ సన్నిహితులు సైతం బహా వల్పూర్ దాడుల్లో హతమయ్యారు. దీన్నిబట్టీ చూస్తే మసూద్ అజర్ పని ఖతమై నట్టే లెక్క. అందుకే అతడు ఈ దాడుల్లో తాను కూడా పోయి ఉంటే బావుండేదని అంటున్నాడు. మోడీ తన కుటుంబంలోని చిన్నారులు, మహిళలు, వృద్ధులను కూడా వదలకుండా హతమార్చాడాని వాపోతున్నాడు. తనకు ఈ మరణాల పట్ల పశ్చాతాపం కానీ, నిరాశగానీ లేవని అంటున్నాడు. కానీ అతడిలో ఈ దాడులు, వాటి ద్వారా ఏర్పడ్డ మరణాలతో రావల్సిన బలహీనతలన్నీ వచ్చేసినట్టే. మరీ ముఖ్యంగా తన కుడి భుజంగా పని చేసిన సోదరుడు రవూఫ్ మరణంతో జైష్- ఏ- మొహమ్మద్ కథ ముగిసినట్టే.మసూద్ 18 ఎకరాల విస్తీర్ణంలో గల సుభాన్ అల్లా మసీదులో కూర్చుని, తీవ్రంగా ఆలోచించి.. లేని పోని మత విద్వేషాలతో కూడిన ప్రసంగాలు చేసి, కొత్త వారిని వాటి ద్వారా ఆకట్టుకుని, తద్వారా నిధులు సేకరించి.. ఉగ్ర వాదాన్ని వెర్రి తలలు వేయించేవాడు. ఇప్పుడు వీటన్నిటికీ చెక్ పడ్డట్టే లెక్క. మసూద్ మసీదులో కూర్చుని చేసే ఉగ్రాలోచన అమలు చేసేది రవూఫ్. అలాంటి రవూఫ్ లేక పోతే మసూద్ రెక్కలు తెగిన పక్షితో సమానం. పంజా కోల్పోయిన పులితో ఈక్వల్. ఇక తనకు తాను స్వతంత్రంగా ఏమీ చేయలేడు. ఒక వేళ చేసినా అదంతా తలా తోకా లేకుండా పోతుంది. ఒక దశ దిశా కనుమరుగు అవుతుంది. మసూద్ తాను మాత్రం ఇక ఎందుకు చేయాలి? తమ్ముడితో పాటు అక్క ఆమె కుటుంబంతా చేజారి పోయింది? చివరికి మిగిలేది ఏమిటో పూర్తిగా బోధ పడ్డాక, తన ఉగ్ర బోధనలు, ఆలోచనలు మానుకోక ఏం చేస్తాడన్నది ఇప్పుడు అందరి అభిప్రాయం. ఈ దాడుల్లో అసలు తానుంటాడో ఉండడో కూడా తెలీదు. అలాంటి నైరాశ్యం మనసు నిండా పేరుకుని కనిపిస్తున్నాడు జైష్- ఏ- మొహమ్మద్ ఉగ్ర అగ్రనేత మసూద్ అజర్. ఒక సమయంలో భారత్ అంటే ఊగిపోయి ఉగ్ర పథక రచనలు చేసి ఈ రక్తపిపాసి.. ప్రస్తుతం ఒంటరి. సర్వం కోల్పోయిన వైరాగి. లష్కర్- ఏ- తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ పరిస్థితేంటని చూస్తే.. ప్రస్తుతం 75 ఏళ్ల వయసుగల హాఫీజ్ లాహోర్ లోని జనసమర్ధ ప్రాంతంలో నివసిస్తున్నాడు. ఇటు పాక్ ఆర్మీ అటు సొంత సైన్యం మధ్య కట్టుదిట్టమైన భద్రతా దళాలు కాపలా కాస్తుండగా అతడి కుటుంబం ఒకింత సేఫ్ గానే ఉంది. అయితే ముజఫరాబాద్ దాడుల్లో ఇతడి లష్కరే అలియాస్ ద రెసిస్టెన్స్ ఫ్రంట్ శిబిరం దాదాపు కుప్పకూలింది. ఈ శిబిరాన్ని దగ్గరుండి నడిపిస్తోంది మరెవరో కాదు హాఫీజ్ సయీద్ కొడుకు.. తల్హా సయీద్. ఇతడు ప్రస్తుతం లష్కరే ఆర్థిక విభాగపు కమాండర్ గా పని చేస్తున్నాడు. అయితే ఇతడు ఒక ఐదు మంది కమాండర్ల తో కలసి ఇక్కడి నుంచే టెర్రర్ ఆపరేషన్లను నిర్వహిస్తుంటాడు. ఇతడి కమాండర్లలో ఒకడైన రెహమానే పహెల్గాం దాడి సూత్రధారి. ఈ విషయం గ్రహించిన భారత బలగాలు.. ఇతడి స్థావరంపై దాడి చేసినట్టు తెలుస్తోంది. అయితే ఈ దాడుల్లో తల్హా అతడి ఉగ్ర కమాండర్లు సైతం హతమైనట్టు ఒక పేరు చెప్పని అధికారి వెల్లడించారు. ఒక వేళ అదే నిజమైతే.. లష్కర్- ఏ- తోయిబా ఖేల్ కూడా ఖతమైనట్టే. కారణం హాఫీజ్ ఉగ్ర నిధుల కేసుల తర్వాత పూర్తి అండర్ గ్రౌండ్ లోకి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి భారత్ కి వ్యతిరేకంగా మోడిని ఇరవైనాలుగ్గంటలూ తిడుతూ.. తన విశ్వరూపం చూపిస్తున్నాడు. అంతే కాదు.. యువకులను ఉగ్రవాదం వైపు ఆకర్షిస్తున్నాడు లష్కరే జూనియర్ చీఫ్ తల్హా. అంతేనా టెర్రర్ సపోర్టర్ల ద్వారా నిధుల సమీకరణ చేసి భారీ ఎత్తున ఆయుధాలు కొనుగోలు చేస్తున్నాడు. తన లష్కరే ఉగ్రవాదులకు అధునాతన ఆయుధాలతో కూడిన శిక్షణనిస్తున్నాడు. దీంతో ఇతడు తండ్రి తర్వాత అంతటి కిరాతకుడిగా మారి.. ప్రపంచాన్ని మరీ ముఖ్యంగా భారత్ ని అట్టుడికిస్తున్నాడు..అలాంటి తల్హా లాంటి తలను లష్కరే కోల్పోతే.. ఈ ఉగ్ర సంస్థ కూడా దాదాపు కనుమరుగై పోతుంది. దానికంటూ ఒక డైరెక్షన్ లేకుండా పోతుంది.

# ఫైటర్ మినిస్టర్ శాఖలో ఏం జరుగుతున్నది?

హైదరాబాద్, ఢిఫెన్స్‌లో 16 ఏళ్లకే చేరాను20 ఏళ్లకే ఫైటర్ పైలట్‌గా పనిచేశాను అని చెప్పుకొనే నీటి పారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తన శాఖలో ఏం జరుగుతుందో మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పూర్తిస్థాయి యుద్ధం జరిగి,తన అవసరం ఉందనిపిస్తే పాకిస్థాన్‌పై పోరాడుతానంటున్నఉత్తమ్ రెడ్డి మాటలు హర్షించతగినవే. కానీ ఆయన శాఖలో సంబంధం లేని విభాగాల్లో ఏళ్లకు ఏళ్లుగా తిష్ఠవేసిన ఇంజినీర్లను బదిలీ చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా తన శాఖలో ఎంత మంది పనిచేస్తున్నారు, ఎక్కడ చేస్తున్నారు, ఏ పని కోసం నియమి తుల య్యారు, విధులతో సంబంధం లేకుండా ఎంత మంది ఉన్నారనేది సమీక్షించుకుంటే ప్రభుత్వ సొమ్ము దుబారాను తగ్గించనవారు అవుతారనడంలో ఏమాత్రం సందేహం లేదు.

పలుకుబడి.. సిఫారసులు చాలు

నీటి పారుదల శాఖ ప్రధాన కార్యాలయం జలసౌధలో ఇంజినీర్ల లీలలు అన్నీ ఇన్నీ కావని అక్కడ చర్చలు సాగుతున్నాయి పలుకుబడి, సిఫారసులు ఉంటే చాలు రాష్ట్రంలో ఏ మూలకు వేసినా ఇక్కడకు వచ్చి హాయిగా పనిచేసుకోవచ్చు. అదేమంటే డెప్యూటేషన్ అంటారు. ఆరోగ్యం బాగా లేదని చెబుతారు. కానీ ఎలాంటి అనారోగ్యాలూ ఉండవు.. దీర్ఘకాలిక రోగాలు అంతకన్నా ఉండవు. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావం తరువాత నీటి పారుదల శాఖ పరిపాలనా (అడ్మినిస్ట్రేషన్) విభాగంలో ఇంజినీర్లు తిష్ఠ వేశారు. మినిస్టీరియల్ స్టాఫ్ చేయాల్సిన పనులు, డీటీపీ ఆపరేటర్లు చేసే టైపిస్టు పనులను చేస్తూ లక్షల జీతాలు తీసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా నీటి పారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలియదా? తెలిసి మిన్నకున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ, డిజైన్ల రూపకల్పన, అనుమతులు మంజూరు, జీతాల చెల్లింపు, పరిపాలన కోసం ఎర్రమంజిల్ జలసౌధ (%జీుశ్రీుంశీబఎష్ట్రు%)లో ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేశారు. ఇందులో చిన్న నీటి పారుదల, మధ్య తరహా నీటి పారుదల, భారీ నీటి పారుదల విభాగాలు కూడా పనిచేస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేర్వేరుగా మంత్రులు ఉండేవారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత పరిధి చిన్నగా ఉండటంతో అన్నింటినీ కలిపి నీటి పారుదల శాఖగా పిలుస్తున్నారు. రాష్ట్రంలో అటెండర్ స్థాయి నుంచి ఇంజినీర్ ఇన్ చీఫ్ వరకు బదిలీలు, పదోన్నతులు, పాలనాపరమైన శిక్షలు విధించడం వంటి విధుల కోసం పరిపాలనా (అడ్మినిస్ట్రేషన్) విభాగం ఏర్పాటు చేశారు. నిబంధనల ప్రకారం ఈ విభాగంలో మినిస్టీరియల్ స్టాఫ్‌తోపాటు అటెండర్లు, ఒకరిద్దరు ఇంజినీర్లు మాత్రమే విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని చెబుతున్నారు. అయితే ఈ విభాగంలో ఇంజినీర్లు తిష్ఠవేసి కబ్జా చేశారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అయినా వీళ్లు గత పదేళ్ల నుంచి కదలకుండా మెదలకుండా పనిచేసుకుంటున్నారు. ఏఈఈగా వచ్చి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వరకు పదోన్నతులు పొంది కూడా ఇక్కడే కొనసాగుతుండటం విశేషం. పదోన్నతి ఇచ్చిన తరువాత బదిలీ చేస్తారు. అయినా ఇక్కడే పనిచేస్తున్నారంటే ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమవుతున్నదని అక్కడి ఉద్యోగ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

మినిస్టీరియల్ స్టాఫ్ 44 మంది

ప్రభుత్వం అనుమతించిన ప్రకారం ఇక్కడ 44 మంది మినిస్టీరియల్ స్టాఫ్ పనిచేస్తున్నారు. ఇందులో 9 మంది సూపరింటెండెంట్లు, 22 మంది సీనియర్ అసిస్టెంట్లు, 12 మంది జూనియర్ అసిస్టెంట్లతో మొత్తం 44 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిపై ఒక డిప్యూటీ ఇంజినీర్ ఇన్ చీఫ్, ఇంజినీర్ ఇన్ చీఫ్ ఉన్నారు. బదిలీ ఉత్తర్వులు జారీ చేయడం, ప్రతి నెలా ఉద్యోగుల జీతాల బిల్లులను అకౌంట్స్ విభాగానికి పంపించడం, శాఖాపరమైన శిక్షలు, ఇంజినీర్ల పనితీరు మదింపు, పదోన్నతులు వంటి అంశాలను చూస్తుంటారు. ఒక ఇంజినీర్‌ను ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు బదిలీ చేసేందుకు ఫైళ్లను సిద్ధం



చేస్తుంటారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న సిబ్బంది, అధికారులు, ఇంజినీర్లకు కోసం సుమారు 44 మంది మినిస్టీరియల్ స్టాఫ్ పనిచేస్తున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉంది. అయితే ఈ విభాగంతో ఏమాత్రం సంబంధం లేని టెక్నికల్ ఆఫీసర్లు అయిన ఇంజినీర్లు పదుల కొద్దీ వచ్చి చేరిపోవడం చర్చనీయాంశమవుతున్నది.

అడ్మినిస్ట్రేషన్‌లో 39 మంది ఇంజినీర్లు

ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ, డిజైన్ల రూపకల్పన కోసం ఇంజినీర్లను నియమించడం ఆనవాయితీగా వస్తున్నది. ప్రతి రెండు మూడు సంవత్సరాలు లేదా, అవసరాలను బట్టి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నియామకాలను చేపడుతుంది. ఏ మేరకు నీటి పారుదల శాఖ నుంచి ఏ స్థాయి ఇంజినీర్లు అవసరం ఉందనే వివరాలను పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు పంపించడం, పరిశీలించి నియామకాలు పూర్తి చేస్తుంటారు. ఆ తరువాత వారిని నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు అవసరం ఉన్న ప్రాజెక్టు కార్యాలయాలు, జిల్లా కేంద్రాలలో నియమిస్తారు. అయితే ఇందులో కొందరు క్షేత్రస్థాయికి వెళ్లకుండా ఎర్రమంజిల్ లోని జలసౌధ అడ్మినిస్ట్రేషన్ విభాగాన్ని షెల్టర్ గా ఎంచుకున్నారని అంటున్నారు. యుక్త వయస్సులో నియామకం అయిన ఇంజినీర్లు కూడా క్షేత్రస్థాయిలో పనిచేయకుండా కుంటి సాకులతో హైదరాబాద్ లో పనిచేసుకుంటూ కాలం గడిపేస్తున్నారు. ప్రస్తుతం అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఏఈఈలు 24 మంది, డీఈలు 9, ఈఈలు నలుగురు, సూపరింటెండెంట్ ఇంజినీర్, ఇంజినీర్ ఇన్ చీఫ్ ఒక్కొక్కరు చొప్పున మొత్తం 39 మంది ఉన్నారు. విచిత్రమేమంటే డాటా ఎంట్రీ ఆపరేటర్లు చేయాల్సిన పనులను ఇంజినీర్లు చేస్తున్నా ఉన్నతాధికారులు ఏనాడు పనితీరును మదింపు చేసిన దాఖలాలు లేవు. పరిపాలనా విభాగంలో ఇంజనీర్ల పనేంటి అనేది ఏనాడు సమీక్షించిన పాపాన పోలేదు.

ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం

నెలకు రూ.20 వేల జీతంలో పనిచేసే డాటా ఎంట్రీ ఆపరేటర్ల విధులను ఇంజినీర్లు నిర్వర్తిస్తూ ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక్కో ఇంజినీరు కనీసం రూ.1 లక్షకు తక్కువ కాకుండా ప్రతి నెలా వేతనం పొందుతున్నారని సమాచారం. ఈ లెక్కన ప్రతి నెలా రూ.50 లక్షల దాకా ప్రభుత్వ సొమ్ము దుబారా అవుతున్నది. జీతాలకు తోడు వాహనాల అలవెన్సులు అదనం. వాస్తవానికి ఒకరిద్దరు ఇంజినీర్లను ఇక్కడ నియమించవచ్చు. అయితే ఇక్కడ పనిచేస్తున్న ఇంజినీర్లు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నతోటి ఇంజినీర్లకు 'సాయం' చేస్తుంటారని వినికిడి. ఉన్నతాధికారులు చర్యలకు ఉపక్రమించే క్రమంలో ఆ విషయాలను సంబంధిత ఇంజినీర్లకు ముందే చేరవేయడం, బదిలీలు చేస్తే ఆ విషయాలను లీక్ చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరిపాలనా విభాగంలో మినిస్టీరియల్ స్టాఫ్ ను నియంత్రించే స్థాయికి ఇంజినీర్లు చేరుకున్నారంటే ఏ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయో ఊహించుకోవచ్చని అంటున్నారు. నిన్న మొన్నటి వరకు ఇక్కడ చీఫ్ ఇంజినీర్ గా పనిచేసి బదిలీపై వెళ్ళిపోయిన అధికారి ఇప్పుడు రాజేంద్ర నగర్ లోని వాలంటరీ డైరెక్టర్ జనరల్ గా పని చేస్తున్నారు. అక్కడ కూర్చుని జలసౌధ లోని అడ్మినిస్ట్రేషన్ విభాగాన్ని తన కనుసన్నల్లో నడిపిస్తున్నట్టు ఉద్యోగులు గుసగుసలాడుతున్నారు. బదిలీ పై వెళ్లిన అధికారికి ఈ విభాగంతో పని ఏంటనేది వారు ప్రశ్నిస్తున్నారు.

## కాల్పుల విరమణలో డీజీఎంవోదే కీలక పాత్ర

న్యూఢిల్లీ, మనదేశంలో కాల్పుల విరమణ ఒప్పందాలు, సరిహద్దు ఉద్రిక్తతల వేళ డీజీఎంవోదే కీలక పాత్ర. రెండు దేశాల మధ్య ఘర్షణాత్మక వాతావరణం ఏర్పడినప్పుడు తొలుత డీజీఎంవోల మధ్యే సంప్రదింపులు కొనసాగుతాయి. ఉద్రిక్తతలు తగ్గించడం, ఆయా దేశాల ఉద్దేశాలను వివరించడం, సాధ్యమైనవాటిని తక్షణమే పరిష్కరించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారు. పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వెంట పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడింది. ఆ సమయంలో భారత్-పాక్ డీజీఎంవోలు హాట్‌లైన్‌లో మాట్లాడుకున్నారు. కాల్పుల విరమణను ప్రస్తావించిన భారత్.. దాయాది దేశాన్ని హెచ్చరించినట్లు రక్షణశాఖ అప్పట్లో పేర్కొంది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన ప్రతీకార దాడులతో పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరయ్యింది. ప్రతిదాడులు చేసేందుకు దాయాది దేశం యత్నించినప్పటికీ.. భారత బలగాల దెబ్బకు తోకముడిచింది. చివరకు ఉద్రిక్తతలు తగ్గించాలని పాక్ కోరడంతో అందుకు భారత్ అంగీకరించగా.. కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. ఈ వ్యవహారంలో సైన్యంలోని డీజీఎంవో స్థాయి అధికారులు కీలకంగా వ్యవహరించారు. పరిస్థితులు తీవ్ర రూపం దాల్చుతున్న వేళ వీరి మధ్య పరస్పర అవగాహనతో ఉద్రిక్తతలకు తాత్కాలికంగా తెరపడినట్లయ్యింది. సైనిక కార్యకలాపాల పర్యవేక్షణ, సమన్వయం చేసుకోవడంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ లదే పాత్ర కీలకం. సైన్యంలో సీనియర్ అధికారి స్థాయిలో ఉండే వీరు సైనిక ఆపరేషన్లలో వ్యూహాత్మక, కార్యాచరణను అమలు చేస్తుంటారు. ఆర్మీ చీఫ్‌తో నేరుగా సంప్రదింపులు జరుపుతూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తుంటారు. ప్రత్యర్థులపై దాడులు, శత్రుమూకలను దీటుగా ఎదుర్కొనే సైనిక ఆపరేషన్లకు వ్యూహాలు రచిస్తుంటారు. బలగాలను సిద్ధం చేయడం, రంగంలోకి దించడం వంటి విధులతో పాటు శాంతి పరిరక్షణలోనూ కీలకంగా వ్యవహరిస్తారు. సంయుక్త ఆపరేషన్‌ల సమయంలో వివిధ విభాగాల అధిపతుల మధ్య సంధానకర్తగా ఉంటారు. అటు నిఘా వ్యవస్థలతోనూ సమన్వయం చేసుకుంటూ వ్యూహాలు రచిస్తారు.

## ఫేక్ ప్రచారం మానుకుంటే మంచిది

అమరావతి,ప్రభుత్వ సొమ్ముతో కుట్టుమిషన్లను కొని పసుపు రంగు వేసి అందిస్తున్నారంటూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేష్ ఫైర్ అయ్యారు. వైసీపీకి మంత్రి గట్టిగా కౌంటర్ ఇచ్చారు. వైసీపీ హయాంలో జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. జనం సొమ్మును కాజేయాలనే ఆలోచన తమకు లేదని స్పష్టం చేశారు. తాను ఎమ్మెల్యేగా లేని సమయంలో కూడా మంగళగిరి ప్రజలకు స్వయం ఉపాధికి ఆర్థిక సాయంతో చేయూతనందించానని.. అందంతా తన సొంత నిధులతో చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇకనైన ఫేక్ ప్రచారాలు మానుకో అంటూ జగన్‌పై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ అధికారంలో ఉన్న ఐదేళ్లూ ప్రజలని గాలికి వదిలేసి, జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టు-కున్నారని మండిపడ్డారు. అప్పుడు నేను ఎమ్మెల్యేనీ కూడా కాను. ప్రజల కోసమే పుట్టిన తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, నా మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు స్వయం ఉపాధికి చేయూత నందించాలని నిర్ణయించుకున్నాను. మహిళలు, చేనేతలు, స్వర్ణకారులు, చిరువ్యాపారులకు అవసరమైన సామాగ్రి, ఆర్థిక సాయంతో చేయూతనందించాను. వీటన్నింటికీ నా సొంత నిధులు వెచ్చించాను. కుల, మత అంతరాలు పాటించకుండా... తమ కాళ్లపై తాము నిలబడాలనుకునే మహిళామణులు వేలాది మందికి స్త్రీశక్తి పేరుతో ఉచితంగా శిక్షణ ఇచ్చాము. ట్రైనింగ్ పూర్తయ్యాక సర్టిఫికెట్లు-, ఉచితంగా టైలరింగ్ మిషన్, మెటీ-రియల్ అందజేశానని చెప్పుకొచ్చారు. మంగళగిరి స్త్రీ శక్తి కేంద్రం 2022,జూన్20న ప్రారంభించాం. ఈ కేంద్రం ఇప్పటి వరకూ 43 బ్యాచుల్లో 2226 మంది శిక్షణ పూర్ తిచేసుకోగా, వీరందరికీ మిషన్లు అందజేశాం. తాడేపల్లిలో స్త్రీ శక్తి కేంద్రం 2023, ఫిబ్రవరి 1న ప్రారంభమైంది. ఇక్కడ 17 బ్యాచుల్లో శిక్షణ తీసుకున్న 666 మందికి మిషన్లు ఉచితంగా ఇచ్చాం. దుగ్గిరాలలో 2023 ఏప్రిల్ 10న ఆరంభించిన స్త్రీశక్తి కేంద్రంలో 16 బ్యాచుల్లో 616 మంది -ట్రైనింగ్ పూర్తి చేసుకోగా, వీరందరికీ మిషన్లు పంపిణీ చేశాం. ఇప్పటి వరకూ 3508 మందికి శిక్షణ పూర్ తిచేసి, ఉచితంగా నాణ్యమైన కుట్టు- మిషన్లు అందజేశాం. ఇవన్నీ నా జేబులోంచి తీసిన డబ్బులు, నా ఖాతాల నుంచి వెచ్చించిన సొమ్ములు కాబట్టే...శుభానికి సంకేతమైన నా పార్టీ పసుపు రంగు మిషన్లు ఇచ్చాను. జనం సొమ్ముతో పెట్టిన పథకాలకు నీలా పార్టీ రంగులు, నీ పేర్లు పెట్టు-కోవాలనే యావ మాకు లేదు. నీ అబద్ధం తాత్కాలికం. మా నిజం శాశ్వతం. ఇకనైనా ఫేక్ ప్రచారాలు మానుకోవాలని మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు.

## హతమైన టాప్ టెర్రరిస్టులు వీళ్లే..

న్యూఢిల్లీ, పహల్గాం ఉగ్రదాడికి భారత్ గట్టిగా బదులు తీర్చుకుంది. లష్కరే తయ్యిబా, జైషే ఉగ్రముఠాలే లక్ష్యంగా వాటి స్థావరాలపై బాంబులతో విరుచుకుపడింది. మే 7వ తేదీన అర్ధరాత్రి దాటిన తర్వాత పాక్, పీఓకేలో జరిపిన మెరుపు దాడుల్లో తొమ్మిది కీలక ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేసింది. ఈ 'ఆపరేషన్ సిందూర్ 'లో కనీసం 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు ఇటీవల కేంద్రం వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇందులో ఐదుగురు కీలక ఉగ్ర నాయకులను కూడా మట్టుబెట్టినట్లు తెలుస్తోంది. వారి వివరాలు తాజాగా వెల్లడయ్యాయి. జైషే మహమ్మద్ వ్యవస్థాపకుడు మసూద్ అజార్ ఇద్దరు బావమరుదులతో పాటు లష్కరే తయ్యిబా ముఠాకు చెందిన కీలక ఉగ్రవాది, మరో ఇద్దరు ముష్కరులు హతమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలు వెల్లడించినట్లుగా పేర్కొంటూ ఆంగ్ల మీడియాలో ఓ జాబితా బయటికొచ్చింది.

1. ముదస్సర్ ఖదాయిన్ ఖాస్ అలియాస్ అబు జుండాల్

ఇతడు లష్కరే తయ్యిబా ముఠాకు చెందిన కీలక ఉగ్రవాది. ఇతడి అంత్యక్రియలను పాక్ ఆర్మీ లాంఛనాలతో నిర్వహించినట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ ఉగ్రవాది హాఫీజ్ అబ్దుల్ రౌఫ్ నేతృత్వంలోని జరిగిన ఈ కార్యక్రమానికి పాక్ ఆర్మీ చీఫ్, పంజాబ్ (పాక్‌లోని) సీఎం, ఐజీ పాల్గొన్నట్లు సమాచారం. 2. హాఫీజ్ మహమ్మద్ జమీల్‌జైషే మహమ్మద్ ఉగ్ర ముఠాలోని కీలక సభ్యుడు. ఆ సంస్థ వ్యవస్థాపకుడు మసూద్ అజార్‌కు పెద్ద బావమరిది. 3. మహమ్మద్ యూసఫ్ అజార్ అలియాస్ ఉస్తాద్ జీ అలియాస్ సలీమ్ అలియాస్ సాహబ్‌జైషే ముఠాకు చెందిన మరో కీలక ఉగ్రవాది ఇతడు. మసూద్ అజార్ మరో బావమరిది అయిన అజార్.. ఐసీ-814 విమాన హైజాక్ ఘటనలో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు.

4. ఖలీద్ అలియాస్ అబు అకాస

లష్కరే తయ్యిబాకు చెందిన టాప్ ఉగ్రవాది. జమ్మూకశ్మీర్‌లో పలు ఉగ్రదాడులకు నేతృత్వం వహించాడు. అఫ్గానిస్థాన్ నుంచి ఆయుధాల స్మగ్లింగ్ చేసేవాడు. ఫైసలాబాద్‌లో జరిగిన ఇతడి అంత్యక్రియలకు పాక్‌లోని సీనియర్ ఆర్మీ అధికారులు, స్థానిక డిప్యూటీ కమిషనర్ హాజరైనట్లు సమాచారం.

# 'ఇది చాలా బాధాకరం.. మనం ఏమైనా ఆటవిక రాజ్యంలో ఉన్నామా?'



న్యూఢిల్లీ: భారత్, పాకిస్తాన్ ల మధ్య కాల్పుల విరమణ అంగీకారాన్ని భారత విదేశాంగా కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రకటించిన తర్వాత ఆయన ట్రోలింగ్ బారిన పడ్డారు. విక్రమ్ మిస్రీని ఆయన కుటుంబంపై కొంతమంది పనిగట్టుకుని విమర్శలకు దిగారు. దీన్ని ప్రధాన పార్టీలన్నీ ఖండించాయి. ప్రజాస్వామ్య యుత దేశంలో ఉన్న మనం ఈ రకంగా ఓ అత్యున్నత స్థాయిలో ఉన్న వ్యక్తిని, కీలక ఆపరేషన్ సంబంధించిన వివరాలను వెల్లడించిన క్రమంలో విక్రమ్ మిస్రీని విమర్శించడం తగదంటూ పలువురు నేతలు ఖండించారు.విక్రమ్ మిస్రీపై విమర్శల చేయడాన్నిభారత మాజీ విదేశాంగశాఖ మంత్రి, కాంగ్రెస్ నేత సల్మాన్ ఖుర్షీద్ తీవ్రంగా ఖండించారు. ' మిస్రీని టార్గెట్ చేస్తూ కొందరు విమర్శలు చేయడం చాలా బాధాకరం. విక్రమ్ మిస్రీతో పాటు కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ లది ఆపరేషన్ సిందూర్ లో ఓ కీలక పాత్ర. అత్యున్నత స్థాయిలో తీసుకున్న నిర్ణయాన్ని విక్రమ్ మిస్రీ మీడియాకు వెల్లడించారు. ఇందులో ఆయన తప్పేముంది. నాగరిక సమాజంలో ఉన్న మనం ఇలా ఓ వ్యక్తిని ఎలా ట్రోల్ చేస్తాం. విక్రమ్ మిస్రీని వ్యక్తిగతంగా టార్గెట్ చేసి విమర్శలు చేశారు. ఇది చాలా చాలా బాధాకరం. మనం ఏమైనా ఆటవిక రాజ్యంలో ఉన్నామా?, మన హక్కుల్ని కాపాడుకునే ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం మనం. ఈ రకంగా ట్రోలింగ్ చేసి అధికారులపై మానసికంగా ఒత్తిడి కలిగేలా చేయడం సరైంది కాదు' అంటూ సల్మాల్ ఖుర్షీద్ ధ్వజమెత్తారు.

థాంక్స్ చెప్పడం రాకపోతే..నోరు మూసుకుని కూర్చోండి

అంతకుముం?దు మరొక కాంగ్రెస్ నాయకుడు సల్మాన్ అనీస్ సోజ్ కూడా విక్రమ్ మిస్రీని కొంతమంది ట్రోల్ చేయడాన్ని తప్పుబట్టారు. కశ్మీర్ కు చెందిన విక్రమ్ మిస్రీ దేశ గౌరవాన్ని నిలబెట్టేలా తన కర్తవ్యాన్ని నిర్వర్తించారు. ఆయన దేశానికి చేసిన సేవలకు మనం ఇచ్చే గౌరవం విమర్శలా?, చేసిన దానికి కృతజ్ఞత చెప్పే సంస్కృతి లేకపోతే నోరు మూసుకుని కూర్చోవడం మంచిది' అంటూ హితవు పలికారు.

నిజాయితీ, కష్టపడే తత్వం కల్గిన వ్యక్తి విక్రమ్ మిస్రీ

నిజాయితీ, కష్టపడే తత్వం కల్గిన వ్యక్తి విక్రమ్ మిస్రీ అంటూ ఏఐఎంఐఎం చీఫ్ హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ స్పష్టం చేశారు. ఆ తరహా వ్యక్తిని ట్రోల్ చేయడం ఎంతమాత్రం సమంజసం కాదని విమర్శలకునుద్దేశించి ట్వీట్ చేశారు. కార్యనిర్వహక వ్యవస్థలో సేవ చేసే వారిని గౌరవించడం నేర్చుకోవాలని ఆయన పేర్కొన్నారు. కార్యనిర్వహక వ్యవస్థలో ఉన్న వారిని విమర్శించడం ఎంతమాత్రం కరెక్ట్ కాదన్నారు ఓవైసీ.

# పాక్ ఉగ్రస్థావరాలను కూల్చివేసింది బ్రహ్మోస్ మిస్సైల్స్‌తోనే..!

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో ఉగ్రవాద స్థావరాలపై బ్రహ్మోస్ సూపర్‌సానిక్ క్రూయిజ్ మిసైల్‌ను ప్రయోగించినట్లు కనిపిస్తున్నది. రాజస్థాన్‌లోని బికనీర్ సమీపంలో ఈ క్షిపణికి సంబంధించిన మిసైల్ బూస్టర్, నోస్ క్యాప్ ఉన్నట్లు కొందరు గుర్తించారు. ఈ మిసైల్‌ను ప్రయోగించిన కాసేపటి తర్వాత కొన్ని విడి భాగాలను ఇండో-పాక్ సరిహద్దుల్లోని మారుమూల ప్రాంతంలో గుర్తించారు. పాకిస్థాన్‌లోని బహావల్‌పూర్‌లో ఉన్న జైషే మహమ్మద్ ఉగ్రవాద నెట్‌వర్క్ హెడ్‌క్వార్టర్‌పై దీనిని ప్రయోగించినట్లు భావిస్తున్నారు. అయితే, ఈ విషయాన్ని భారత ప్రభుత్వం ధ్రువీకరించలేదు.

అసలు ఏమిటి ఈ బ్రహ్మోస్?

బ్రహ్మోస్ అనేది లాంగ్ రేంజ్ సూపర్‌సానిక్ క్రూయిజ్ మిసైల్. ఇది అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించగలదు. ఇది 'ఫైర్ అండ్ ఫర్గెట్ సూత్రం' ఆధారంగా పని చేస్తుంది. లక్ష్యాన్ని చేరుకునే మార్గంలో రకరకాలుగా ఇది ప్రయాణిస్తుంది. కైనెటిక్ ఎనర్జీ (చలన శక్తి) భారీగా ఉండటం వల్ల లక్ష్యాన్ని విధ్వంసం చేసే సత్తా బ్రహ్మోస్ క్షిపణికి అత్యధికంగా ఉంటుంది. బ్రహ్మోస్ క్షిపణిని స్టెల్త్ టెక్నాలజీతో తయారు చేశారు. అంటే, దీనిని శత్రు రాడార్లు, ఇన్‌ఫ్రారెడ్ సెన్సర్లు, సోనార్ వంటి వ్యవస్థలు గుర్తించడం కష్టం. దీంతోపాటు అడ్వాన్స్‌డ్ గైడెన్స్ సిస్టమ్, దానిలోనే సాఫ్ట్‌వేర్ కూడా ఉంటుంది. అత్యంత కచ్చితత్వంతో, ప్రతికూల పరిస్థితుల్లో నిలదొక్కుకుని పని చేసే విధంగా ఈ క్షిపణిని రూపొందించారు. 290 కి.మీ. పరిధిలోని లక్ష్యాన్ని ఇది ఛేదించగలదు. ప్రయాణ కాలంలో మొదటి నుంచి చివరి వరకు సూపర్‌సానిక్ వేగాన్ని కొనసాగించగలదు. ప్రయాణ కాలం తక్కువగా ఉండేలా, లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించేలా, ప్రస్తుత రక్షణ వ్యవస్థలు అడ్డుకునే అవకాశాలు అతి కనిష్టంగా ఉండేలా తయారు చేశారు.

బ్రహ్మోస్ ప్రత్యేకతలు

రేంజ్ : 450 కి.మీ.కుపైగా (800 కి.మీ. వరకు వేరియంట్స్‌ను పరీక్షించినట్లు



వార్తలు వచ్చాయి)

వేగం: సూపర్‌సానిక్ (మాక్ 2.8-3.0). ఫలితంగా దీనిని అడ్డుకోవడం చాలా కష్టం.

ప్రయోగ వేదిక: గగనతలం, భూతలం, సముద్రం, జలాంతర్గామి నుంచి ప్రయోగించవచ్చు. ఏఎల్‌సీఎం వెర్షన్‌ను ఎస్‌యూ-30ఎంకే నుంచి ప్రయోగించారు.

కచ్చితత్వం: అడ్వాన్స్‌డ్ గైడెన్స్, నావిగేషన్‌తో పిన్‌పాయింట్‌కు దగ్గరగా.

పేలోడ్: అత్యంత భారీగా పేలే వార్‌హెడ్ (200-300 కేజీలు). కఠినమైన లక్ష్యాలను ఛేదించడానికి ఇది ఉపయోగపడుతుంది.

ప్రస్తుత అత్యాధునిక సబ్‌సానిక్ క్రూయిజ్ మిసైల్స్‌తో పోల్చినపుడు, బ్రహ్మోస్ ప్రత్యేకతలు :

వేగం 3 రెట్లు వేగం

ఫ్లైట్ రేంజ్ 2.5 నుంచి 3 రెట్లు

సీకర్ రేంజ్ 3-4 రెట్లు

కైనెటిక్ ఎనర్జీ 9 రెట్లు

# పాకిస్తాన్ ఉన్నంత వరకు ఉగ్రవాదం ఉంటుంది !

ఇస్లామాబాద్:పాకిస్తాన్ సైన్యంతో పోరాడుతున్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ సంచలన ప్రకటన చేసింది. రేపు పాకిస్తాన్ తో భారత్ చర్చలు జరపనున్న నేపథ్యంలో బలూచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటన కీలకంగా మారింది. చర్చల తర్వాత పాకిస్తాన్ పై భారత్ నిర్ణయాత్మక చర్య తీసుకుంటే, దానికి తాము మద్దతు ఇస్తామని వెల్లడించారు.భారతదేశానికి సైనిక శక్తిగా నిలుస్తామని, పశ్చిమ సరిహద్దు నుంచి పాకిస్తాన్‌పై దాడి చేస్తామని స్పష్టం చేసింది. పాకిస్తాన్ శాంతి, కాల్పుల విరమణ ప్రకటనలను మోసంగా అభివర్ణించిన బలూచ్ లిబరేషన్ ఆర్మీ, ఇది పాకిస్తాన్ వ్యూహాత్మక చర్య అని పేర్కొంది.పాకిస్తాన్ మాటలకు బలైపోవద్దని, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని భారత్‌కు విజ్ఞప్తి చేసింది. పాకిస్తాన్‌ను ఉగ్రవాద కర్మాగారంగా అభివర్ణించిన బలూచ్ లిబరేషన్ ఆర్మీ, పాకిస్తాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రబిందువు అని పేర్కొంది.పాకిస్తాన్ ఉన్నంత కాలం ఈ ప్రాంతంలో ఉగ్రవాదం, అస్థిరత కొనసాగుతాయని బలూచ్



లిబరేషన్ ఆర్మీ హెచ్చరించింది. పాకిస్తాన్‌పై దాడి చేయాలని నిర్ణయించుకుంటే పశ్చిమ సరిహద్దు నుండి సైనిక మద్దతు అందించడానికి సిద్ధంగా ఉన్నామని బలూచ్ లిబరేషన్ ఆర్మీ తెలిపింది.

# విజయం అంచుల వరకు వెళ్లి.. ఓటమి ఒప్పుకోవడం భారత్‌కు అలవాటైంది..



హైదరాబాద్,పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందంపై ప్రముఖ జియో స్ట్రాటజిస్ట్ బ్రహ్మ చెల్లానే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తాజాగా ఆయన ఇండియాటుడేతో మాట్లాడుతూ.. కాల్పుల విరమణకు మోదీ ప్రభుత్వం ఒప్పుకుంటుందని ఊహించలేదన్నారు. 'విజయం అంచుల వరకు వెళ్లి.. ఓటమిని ఒప్పుకోవడం భారత్‌కు అలవాటైంది' అని వ్యాఖ్యానించారు.శనివారం ఉదయం పాకిస్థాన్ సైన్యం సరిహద్దు వైపు కదిలిందని, భారత సైన్యం కూడా హై అలర్ట్‌లో ఉన్నదని, దీంతో యుద్ధం తథ్యం అనేస్థాయిలో వాతావరణం వేడెక్కిందన్నారు. కానీ అకస్మాత్తుగా కాల్పుల విరమణ ప్రకటన వెలువడిందని గుర్తు చేశారు. 'ప్రస్తుత పరిస్థితులు భారత్‌కు చాలా అనుకూలంగా ఉన్నాయి. పాకిస్థాన్ సైనిక శక్తి డొల్లతనం బయటపడింది. పాకిస్థాన్ భారీ సంఖ్యలో డ్రోన్లు, మిస్సైళ్లు ప్రయోగించగా, భారత్ సమర్థవంతంగా అడ్డుకున్నది. ఇదే సమయంలో భారత సైన్యం పరిమిత సంఖ్యలో మిస్సైళ్లు, డ్రోన్లను ప్రయోగించి లక్ష్యాలను ఛేదించగలిగింది. దీంతో పాకిస్థాన్ వైమానిక దళం డొల్లతనం బయటపడింది. వారి సైనిక శక్తి గురించి ఇన్నాళ్లూ ప్రచారం చేసుకున్న దానికన్నా చాలా బలహీనంగా ఉన్నదని తేలిపోయింది' అని పేర్కొన్నారు. ఇలా స్పష్టంగా భారత సైన్యం పై చేయి సాధిస్తున్న సమయంలో కాల్పుల విరమణకు మోదీ ప్రభుత్వం ఎందుకు ఒప్పుకున్నదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.'విజయం అంచున ఉన్నప్పుడు వెనక్కి తగ్గే సుదీర్ఘ భారత రాజకీయ ప్రస్థానానికి ఇది నిదర్శనంగా నిలుస్తున్నది. విజయం వాకిలి వరకు వెళ్లి తిరిగి రావడం అలవాటుగా మారిపోయింది' అని విమర్శించారు. చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవడంలో భారత్ విఫలమైందని, గతంలో చేసిన వ్యూహాత్మక తప్పిదాలనే మళ్లీ చేస్తున్నదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 'చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోలేదు కాబట్టే.. అదే పునరావృతం అవుతున్నది' అని వ్యాఖ్యానించారు. ఇందుకు పలు ఉదాహరణలను పేర్కొన్నారు. '1972లో పాకిస్థాన్ నుంచి ఎలాంటి లబ్ధి పొందకుండానే చర్చలు ముగించాం. 2021లో ఎలాంటి బేరసారాలు చేయకుండానే వ్యూహాత్మకంగా కీలకమైన కైలాశ్ పర్వతాలను ఖాళీ చేశాం. లద్దాఖ్‌లో చైనా నిర్దేశించిన బఫర్ జోన్లకు అంగీకరించాం. ఇప్పుడు ఆపరేషన్ సిందూర్‌లో కాల్పుల విరమణకు ఒప్పుకున్నాం' అని ఉదహరించారు.పహల్గాం దాడిలో 26 మంది భర్తల మరణాలకు ప్రతీకారంగా 'సిందూర్' అనే గంభీరమైన పేరుతో ఆపరేషన్ చేపట్టారని గుర్తుచేశారు. పాకిస్థాన్ నుంచి కాల్పులు జరిపినా, మిస్సైళ్లు ప్రయోగించినా పట్టించుకోకుండా మోదీ ప్రభుత్వం కాల్పుల విరమణకు అంగీకరించడంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయన్నారు. 'ఈ రోజు తీసుకున్న నిర్ణయంపై చరిత్ర కనికరం చూపదు' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. మొత్తంగా ఆపరేషన్ సిందూర్‌కు ఇలా ముగింపు ఇవ్వడం వ్యూహాత్మక తప్పిదంగా మిగిలిపోతుందని, ఇది సమాధానాల కన్నా ప్రశ్నలనే ఎక్కువగా మిగిల్చిందన్నారు.

# యాదాద్రికి పోటెత్తిన భక్తజనం..



యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం ఆదివారం భక్తజనంతో పోటెత్తింది. వేసవి సెలవులు, స్వాతి నక్షత్రం కావడంతో స్వామి వారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అశేషంగా తరలివచ్చారు. భక్తుల రద్దీతో యాదగిరి కొండపై ఎటుచూసినా భక్తులే కనిపించారు. స్వామివారి దర్శనం క్యూలైన్లు, ప్రసాద విక్రయ కేంద్రాలు, గదుల విచారణ కార్యాలయాలు, కొండపైకి వెళ్లే దారుల్లో భక్తులు సందడి చేశారు. తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతం, అర్చనను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. అనంతరం ఆలయంలో జరిగిన శ్రీసుదర్శన నారసింహ హోమం,నిత్యకల్యాణం, నిత్యబ్రహ్మోత్సవం, వెండి జోడి సేవ, స్వర్ణపుష్పార్చన పూజలలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి, అమ్మవార్ల శీఘ్రదర్శనం 5 గంటలు, అతిశీఘ్రదర్శనం 4 గంటల సమయం పట్టినట్లు ఆలయ అధికారులు తెలిపారు. యాదాద్రి కొండపైన దర్శన క్యూలైన్లతో పాటు ప్రసాద విక్రయ కేంద్రం, శివాలయం, పలు కూడళ్లలో భక్తుల సందడి నెలకొంది. యాదగిరిగుట్ట కొండపైన కొలువైన శ్రీపర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం యాదగిరిగుట్ట అనుబంధ ఆలయమైన పాతగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని భక్తులు దర్శించుకొని తరించారు.

## రాష్ట్రంలో పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు

హైదరాబాద్,రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మూడు రోజుల పాటు- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే రెండు లేదా మూడు డిగ్రీలు తక్కువ ఉండే అవకాశం ఉందని వెల్లడించింది. పలు జిల్లాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులతో పాటు- గంటకు 30 కి.మీ. నుంచి 40 కి.మీ.ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడతాయని సూచించింది.

# తెలంగాణలో స్మార్ట్ రేషన్ కార్డులు ఇంకెప్పుడు?

హైదరాబాద్,అర్హులైన లబ్ధిదారులకు కొత్త కార్డులు మంజూరు చేస్తామని, కుమారుడు పెళ్లి చేసుకుంటే కుటుంబ యజమాని కార్డు నుంచి వేరు చేసి కొత్తగా మళ్లీ కార్డు మంజూరు చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ జమానాలో కార్డులు ఇవ్వకపోవడంతో నిజమేనని నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి గెలిపించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అదిగో ఇదిగో అంటూ ఆశలు కల్పిస్తున్నదేగానీ.. కొత్త కార్డులు మంజూరు చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పాత వాటిలో పేర్లను తొలగించి, వారికి మళ్లీ కొత్త కార్డులు ఇవ్వడం లేదని చెబుతున్నారు. మార్చి నెలాఖరున సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తామని చెప్పారు. ఈ ఏడాది మే నెలలో స్మార్ట్ కార్డులు ఇస్తామంటూ మార్చి నెలలో పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ప్రకటనలే తప్ప కార్యరూపం దాల్చకపోవడంతో ప్రజలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు కన్పిస్తే తిట్టిపోస్తున్నారు.

ఇదిగో ఇస్తున్నామంటున్న ఉత్తమ్

తెలంగాణలో పేదలకు (బీపీఎల్) లబ్ధిదారులకు ఇస్తున్న గులాబీ రంగు కార్డుల స్థానే గ్రీన్ కలర్‌తో రేషన్ స్మార్ట్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి రెండు నెలల క్రితం తెలిపారు. దారిద్ర్యరేఖకు ఎగువన (ఏపీఎల్) ఉన్న వారికి జాతీయ జెండాలోని మూడు రంగులతో స్మార్ట్ కార్డులు ఇస్తామని వివరించారు. గతంలో మాదిరి పేపర్ పుస్తకం మాదిరి కాకుండా ఎండకు ఎండిపోకుండా, వానకు తడవకుండా, ఎక్కడైనా సునాయసంగా వినియోగించుకునేందుకు వీలుగా స్మార్ట్ కార్డు డిజైన్ చేశామన్నారు. కార్డుపై కుటుంబ యజమాని పేరు మాత్రమే ఉంటుందని, అందులో మార్పులు, చేర్పులకు ఇబ్బంది ఉండదన్నారు. మీ సేవా కేంద్రం, తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు సమర్పిస్తే, పౌర సరఫరాల అధికారులు విచారణ జరిపి పేరు చేర్చడం, తొలగించడం జరుగుతుందని వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ కార్డు తరహాలో ఉండే రేషన్ స్మార్ట్ కార్డుల కోసం టెండర్లు ఆహ్వానించామని, మే నెల నుంచి లబ్ధిదారులందరికీ పంపిణీ చేయాలనే యోచనలో ఉన్నామని తెలిపారు. గత దశాబ్ధకాలంగా కొత్త కార్డులు ఇవ్వడం లేదని, పాత వాటిలో కనీసం పేర్లు కూడా చేర్చలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దరఖాస్తులు స్వీకరించి, వెరిఫికేషన్ కూడా పూర్తి చేశామని తెలిపారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని, పాతవారితో పాటు కొత్త లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు ఇస్తామని ఆయన అన్నారు. అయితే మంత్రి ప్రకటించిన ప్రకారం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. మార్చి నెలాఖరున ముఖ్యమంత్రి చేతుల మీదుగా నూతన కార్డులు ఇస్తామని చెప్పారు. ఇప్పటికీ ఇలా రెండు మూడు సార్లు వాయిదా వేశారు.



ఎప్పుడు వీటిని ఇస్తారో తెలియడం లేదని ప్రజలు లబోదిబోమంటున్నారు.

ఏపీలో వాట్సాప్‌లోనే సేవలు

పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా కార్డు కావాల్సిన వారు గాభరా పడాల్సిన పనిలేదని, మన మిత్ర వాట్సప్‌లో దరఖాస్తు చేస్తే చాలని ప్రకటించింది. వీలు కానట్లయితే గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అడిషన్, డిలీషన్, సరెండర్, అడ్రస్ చేంజ్, అప్డేట్ వంటి ఏడు రకాల సేవలను అందుబాటులోకి తెచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ఏపీ దూసుకుపోతుండగా తెలంగాణ పౌర సరఫరాల శాఖ మాత్రం ఇంకా బూజుపట్టిన విధానాన్ని అనుసరించడం దారుణమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి రెండో వారంలో కొత్త వాటి కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రజలు తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవా కేంద్రాల చుట్టూ తిరిగారు. దరఖాస్తులు సమర్పించేందుకు అపసోపాలు పడ్డారు. ప్రతి దరఖాస్తు కోసం రూ.50 ఫీజు చెల్లించాలని ప్రభుత్వం సూచించింది. సాంకేతిక లోపాల కారణంగా ప్రజలు ఆర్థికంగా నష్టపోయారు. డబ్బులు చెల్లించినా స్వీకరించినట్లు రశీదులు ఇవ్వలేదు. కొన్ని మీ సేవా కేంద్రాలలో మాత్రమే దరఖాస్తులు స్వీకరించారు. ఆ మరుసటి రోజే మీ సేవలో దరఖాస్తులు స్వీకరించడం లేదని ప్రకటించి ప్రజాగ్రహానికి గురయ్యారు. ఆన్ లైన్ లో కాకుండా కార్యాలయాలకు వెళ్లి అందచేయాలని సూచించింది. అయితే ఇంతకు ముందు గ్రామ సభల్లో, ప్రజా పాలన, ప్రజావాణిలో అప్లికేషన్లు ఇచ్చినవారు మళ్లీ ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఒక్క రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచే సుమారు 2 లక్షలకు పైగా దరఖాస్తులు అందాయి అంటే మిగిలిన 8 జిల్లాల నుంచి అంతకు రెట్టింపు సంఖ్యలో నమోదు అయ్యే అవకాశం ఉంది. జిల్లాల వారీగా ఎన్ని దరఖాస్తులు అందాయి, ఎన్నింటిని వెరిఫికేషన్ చేశారు, తిరస్కరించినవి ఎన్ని అనే వివరాలను ఇప్పటి వరకు పౌర సరఫరాల శాఖ అధికారికంగా ప్రకటించలేదు.

# అబద్ధం.. అబద్ధం.. అబద్ధాల పుట్టగా పాకిస్తాన్..!

న్యూఢిల్లీ, "ఆపరేషన్ సింధూర్" తర్వాత భారత్, పాకిస్తాన్ దేశాలలో ఘర్షణ వాతావరణం నెలకొంది. అయితే, అమెరికా మధ్యవర్తిత్వం వహింపుతో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణకు సమ్మతించాయి.అయితే, ఈ కాల్పుల విరమణ చేపట్టిన కొద్ది సేపటికే పాకిస్తాన్ మరోమారు తన వక్రబుద్ధిని బయటపెట్టింది. ఈ నేపథ్యంలో భారత్ కూడా ఆ దాడులను తిప్పికొట్టింది. ఇకపోతే పాకిస్తాన్ ఆపరేషన్ సింధూర్ తర్వాత బోలెడు అబ్దాలు చెప్పింది. ఆ అబద్ధాలను భారత సైన్యం ఆధారాలతో సహా నిరూపించింది. మరి ఆ అబద్ధాలేంటో చూద్దామా..

- పాకిస్తాన్ ఛానెల్ ఇండియాకు చెందిన రెండు రాఫెల్ జెట్స్ ను కూల్చేశామని చెప్పింది. కానీ, ఇండియా జెట్స్ కు ఏమీ కాలేదు
- మే 7న ఇండియా పాకిస్తాన్, %ూఖ%లోని 9 టెర్రరిస్ట్ స్థావరాలపై దాడి చేయగా అందులో 100కు పైగా ఉగ్రవాదుల్లో చనిపోయారు. అయితే, పాక్ 24 మంది చనిపోయారని.. 46 మంది గాయపడ్డారని చెప్పింది.
- ఇండియా డ్రోన్ పాకిస్తాన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ను ధ్వంసం చేసింది. పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ .. పాక్ ఆర్మీ తమ లొకేషన్ బయటపెట్టడం ఇష్టం లేక కూల్చలేదని ఆసిఫ్ తెలిపారు.
-ఇక దాడులు జరిగిన ప్రదేశంలో ఏడుస్తున్న పిల్లలు, ధ్వంసమైన మసీదుల ఫోటోలు పాకిస్తాన్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. అవి గాజా, సిరియా, యెమెన్ కు సంబంధించినవని మాట మార్చింది.
- ఇండియా దాడిని తక్కువ చేసి చూపించడానికి పాకిస్తాన్ ప్రయత్నించింది. ముందుగా 3 చోట్ల దాడి జరిగిందని చెప్పింది. ఆ తర్వాత షెహబాజ్ షరీఫ్ 6 చోట్ల 24 దాడులు జరిగాయని చెప్పారు.
- పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ బ్లూమ్బిర్గ్ కు ఇండియన్ ఫైటర్ జెట్ని కూల్చేశామనీ, ఇండియన్ సైనికుల్ని బంధించామని చెప్పారు. ఆధారాలడిగితే చూపించలేకపోయారు.
- ఇండియన్ విమానం కూలిపోయిందని చూపించడానికి పాకిస్తాన్ సోషల్ మీడియాలో ఫేక్ ఫోటోలు, వీడియోలు షేర్ చేశారు.




-బటిండా, అఖ్నూర్లో రెండు మిగ్ విమానాలను కూల్చేశామని పాకిస్తాన్ వీడియో షేర్ చేసింది. ఆ వీడియో 21 మే 2021 నాటిదని తేలింది.
- ఢిల్లీ ఎయిర్ పోర్ట్ మిస్సైల్ దాడి చేసి ధ్వంసం చేశామని పాకిస్తాన్ చెప్పింది. నిజానికి పాకిస్తాన్ సోషల్ మీడియాలో షేర్ చేసిన వీడియో ఆయిల్ డిపోలో అగ్ని ప్రమాదానికి సంబంధించినది.
-ఉధంపూర్ ఎయిర్ బేస్ ను ధ్వంసం చేశామని, పాకిస్తాన్ లోని %ూ×ఖ% న్యూస్ పాత వీడియో చూపించింది. అలాగే రాజస్థాన్ లోని హనుమానఢ్ 8 మే 2025న కెమికల్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం వీడియో అది.
- ఇండియన్ బ్రిగేడ్ హెడ్ క్వాటర్స్ ను ధ్వంసం చేశామని పాకిస్తాన్ మీడియా చెప్పింది. పాకిస్తాన్ ఇంటర్నెట్ యూజర్లు షేర్ చేసిన వీడియో ఫేక్ అని ఫ్యాక్ట్ చెక్లో తేలింది.
- ఇండియా S-400, బ్రహ్మోస్ మిస్సైల్ బేస్లను %జీఫ్%-17 ఫైటర్ జెట్ తో ధ్వంసం చేశామని పాకిస్తాన్ చెప్పింది. అది పూర్తిగా అబద్ధం.
- ఇండియా మసీదులను ధ్వంసం చేసిందని పాకిస్తాన్ చెప్పింది. కానీ, ఇండియా ఏ మతపరమైన స్థలాన్నీ ధ్వంసం చేయలేదు
- ఇండియా ఎయిరీఫీల్డ్స్ సిర్సా, జమ్మూ, పఠాన్కోట్, బటిండా, నలియా, భుజ్లపై దాడి చేశామని పాకిస్తాన్ చెప్పింది. అది కూడా అబద్ధమే.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com